## కత్తులతో దాడులు.. ఒకరికి తీవ్రగాయాలు



కుప్పంరూరల్, మార్చి 13 ప్రభాతవార్త

మండలంలోని వెండుగంపల్లి వద్ద పాతకక్షల నేపథ్యంలో ఇద్దరు యువకుల మధ్య మాట మాట పెరగడంతో ఇరు వర్గాలు కత్తులతో దాడులు చేసుకున్న సంఘటన సోమవారం జరిగింది. దీంతో ఓ యువకుడికి తీవ్ర రక్తగాయాలు కాగా మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఎస్సై శివకుమార్ తెలిపిన మేరకు వివరాలిలా.. వెండుగంపల్లి గ్రామం వద్ద గల ఓ దుకాణం వద్ద అనిమిగానిపల్లికి చెందిన మణి, వెండుగంపల్లికి చెందిన మంజు అనే వ్యక్తుల మధ్య ఘర్షణ తలెత్తింది. దీంతో ఇరువర్గాలవారు పరస్పరం కత్తులతో దాడులు చేసుకోగా ఓ వ్యక్తికి తీవ్ర రక్తస్రావమైంది. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం వారిని కుప్పం ఆస్పత్రికి తరలించారు. న్యాయం చేయాలని మంజు కుటుంబీకులు, గ్రామస్తులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



## చిత్తూరు జిల్లాలో
# పోలింగ్ ప్రశాంతం

- పట్టభద్రుల స్థానంలో 79.48 శాతం,
- ఉపాధ్యాయ స్థానంలో 89.07 శాతం పోలింగ్
- పట్టభద్రుల స్థానంలో 54,152 ఓట్లకు 43,039 ఓట్లు పోల్
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో 3,887 ఓట్లకు 3,467 ఓట్లు నమోదు



ఓటు హక్కు వినియోగించుకొన్న కలెక్టర్ హరినారాయణన్, జెసి వెంకటేశ్వర్, డిఆర్ఓ రాజశేఖర్.

చిత్తూరు, మార్చి 13 ప్రభాతవార్త:

ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంకు సోమవారం చిత్తూరు జిల్లాలో జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ పురస్కరించుకొని పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు యంత్రాంగం గట్టి బందోబస్తు చేపట్టడంతో ఈ పోలింగ్ ప్రశాంతం అయ్యింది. చిత్తూరు జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంకు సంబంధించి సాయంత్రం 4 గంటల వరకు 89.07 శాతం ఓట్లు పోల్ అయ్యాయి. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంకు సంబంధించి జిల్లాలో 79.48 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 31 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన ఈ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు ఉదయం 8 గంటలకు మందకొడిగా పోలింగ్ ప్రారంభం కాగా ఆపై పోలింగ్ ప్రక్రియ ఊపందుకొంది. పోలింగ్ కేంద్రాల్లో పట్టభద్ర ఓటర్లు అత్యధిక సంఖ్యలో చేరుకొని ఓటు వేయడానికి క్యూ లైన్లలో వేచి చూడటం చేశారు. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం 4 గంటలైనా పోలింగ్ కోసం ఓటర్లు వేచి వుండటంతో అప్పటి వరకు పోలింగ్ కేంద్రం లోపలికి వచ్చిన ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశంను ప్రిసైడింగ్ అధికారులు కల్పించారు. జిల్లాలో సోమవారం జరిగిన పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో 54,152 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి వుండగా సాయంత్రం 4 గంటల వరకు 43,039 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. ఇందులో పురుషులకు సంబంధించి మొత్తం 35,189 ఓట్లు పోల్ కావాల్సి వుండగా 28,285 పురుషులు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం పరిధిలో 18,960 మహిళలు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి వుండగా 14,754 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకొన్నారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంకు సంబంధించి మొత్తం 3,887 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి వుంటే పోలింగ్‌కు 3,462 మంది ఉపాధ్యాయులు హాజరై ఓటు హక్కు ఉపయోగించుకొన్నారు. ఇందులో 2,341 పురుష ఓటర్లు ఓటు వేయాల్సి వుండగా 2,117 మంది ఉపాధ్యాయులు హాజరై ఓటు హక్కును సద్వినియోగం చేసుకొన్నారు. అలాగే 1,546 మంది మహిళా ఉపాధ్యాయులు ఓటింగ్‌లో పాల్గొనాల్సి వుండగా 1,345 మహిళా ఓటర్లు ఓటింగ్‌కు హాజరై ఓటు వేశారు.

# ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

- ఉపాధ్యాయ పోలింగ్ శాతం 82.54 శాతం
- పట్టభద్రుల పోలింగ్ శాతం 63.56 శాతం
- 229, 233 పోలింగ్ కేంద్రాలలో రిగ్గింగ్ జరిగిందని ప్రిసైడింగ్ అధికారులు కేసులు
- ఒకటి, రెండుచోట్ల రిగ్గింగ్ జరిగిందని, రీ పోలింగ్ నిర్వహించాలని డిమాండ్
- పోలింగ్ స్టేషన్లను పరిశీలించి ఎమ్మెల్సీ అభ్యర్థులు



ఓటు వేయటానికి క్యూలో నిలబడిన పట్టభద్ర ఓటర్లు



యం.ఆర్.పల్లి పోలింగ్ స్టేషన్‌లో రిగ్గింగును ఆపాలంటూ సిపిఐ నాయకులు గోడ దూకే ప్రయత్నం, అడ్డుకున్న పోలీసులు



గాలివీధి, మంచాల వీధి పరిధిలోని 229 పోలింగ్ స్టేషన్‌లో రీ పోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్న టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీ నగర అధ్యక్షుడు దంపూరి భాస్కర్

తిరుపతిరూరల్, మార్చి13 ప్రభాతవార్త:

ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం తిరుపతిలో ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. ఉదయం 8గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 4గంటల తర్వాత కూడా క్యూ లైన్లో ఉన్న ఓటర్లును ఓటు వేయడానికి అధికారులు అనుమతించారు. తిరుపతి జిల్లాలో పట్టభద్రుల ఓటింగ్ 63.56శాతం నమోదు కాగా, ఉపాధ్యాయుల ఓటింగ్ 82.54శాతంగా నమోదైందని, క్యూ లైన్లో వేచి వున్నవారి ఓటింగ్ అనంతరం ఫైనల్ పోలింగ్ శాతం రావాల్సి ఉందని కలెక్టర్ వెంకట రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరములో అన్ని పోలింగ్ స్థానాలకు ప్రశాంత పోలింగ్‌కు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. నగరములో ప్రిసైడింగ్ అధికారులు 229 (ప్రభుత్వ బాలికల పాఠశాల, చిన్నబజారు వీధి), 233 (సత్యనారాయణపురం, జడ్పి హై స్కూల్) పోలింగ్ కేంద్రాలలో రిగ్గింగ్ జరిగిందని పోలింగ్ ప్రక్రియ ఆపి కేసులు నమోదు చేయడంతో ఎన్నికల కమిషన్‌కు నివేదిక సమర్పించడమైందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతిలోని గాలివీధి, మంచాల వీధి పరిధిలోని 229 పోలింగ్ స్టేషన్‌లో రీ పోలింగ్ నిర్వహించాలని టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీ నగర అధ్యక్షుడు దంపూరి భాస్కర్ యాదవ్, బిజెపి నాయకులు భానుప్రకాష్‌రెడ్డి తదితరులు డిమాండ్ చేసారు. దొంగ ఓటర్లను అడ్డుకోవాలని, పోలింగ్ స్టేషన్స్ లోపల ఓటర్లను ప్రలోభపెడుతున్న కార్పొరేటర్లను బయటకు పంపాలని సిపిఐ నాయకులు ఎస్‌ఎస్ కాలేజ్ గేట్ వద్ద భైఠాయించిన ధర్నా చేపట్టారు. నాయకులు పోలింగ్ ఉదయం మందకొడిగా సాగిన సాయంత్రానికి కొద్దిగా పుంజుకుంది. ఓటు వేయడంలో ఓటర్లు కొద్దిగా అయోమయానికి గురికావడంతో పోలింగ్ మందకొడిగా కొనసాగింది. తిరుపతి డివిజన్‌లోని పట్టభద్రుల, ఉపాధ్యాయ 41 పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్సీ అభ్యర్థులు కంచర్ల శ్రీకాంత్, పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. పోలింగ్ సరళిపై ఎలక్షన్ అధికారులను ఆరా తీసారు. పప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గానికి 6 జిల్లాల పరిధిలో 320 పోలింగ్ స్టేషన్‌లు, 3,81,181 ఓటర్లు ఉండగా ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు ఉపాధ్యాయుల నియోజకవర్గానికి 6 జిల్లాల పరిధిలో 175 పోలింగ్ స్టేషన్‌లు, 27,694 మంది ఓటర్లు ఉన్నారు. ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తిరుపతి జిల్లాలో మధ్యాహ్నం 12గంటలకు ఓటింగ్ శాతం పట్టభద్రులు 24.73శాతం, ఉపాధ్యాయుల ఓటింగ్ శాతం 38.89 శాతంగా నమోదైంది. మధ్యాహ్నం 2గంటలకు పట్టభద్రుల ఓటింగ్ 48.12 శాతం కాగా ఉపాధ్యాయుల ఓటింగ్ 69.67శాతంగా నమోదైంది. పోలింగ్ ముగిసిన అనంతరం తిరుపతి జిల్లాలో పట్టభద్రుల ఓటింగ్ 63.56శాతం నమోదు కాగా, ఉపాధ్యాయుల ఓటింగ్ 82.54శాతంగా నమోదైంది. ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు పోలింగ్ సరళిని కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పర్యవేక్షించారు తిరుపతి జిల్లాలోని నాలుగు రెవెన్యూ డివిజన్స్ పరిధిలో పట్టభద్రుల ఓటర్లు 86,941 మంది ఓటర్లు కాగా, ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 6,132 మంది ఓటర్లు ఉన్నారు. తిరుపతి డివిజన్ పరిధిలో శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పి.జి.కళాశాల పట్టభద్రులు 29 పోలింగ్ కేంద్రాలలో 37,899 మంది ఓటర్లు కాగా, ఉపాధ్యాయ 12 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 3083 మంది ఓటర్లు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పోలింగ్



చిత్తూరు బిఎస్ కన్నన్ ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్‌ను పరిశీలిస్తున్న అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్

చిత్తూరు, మార్చి 13 ప్రభాతవార్త:

జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నదని అనంతపురం రేంజ్ డిఐజి రవవిప్రకాష్ పేర్కొన్నారు. చిత్తూరు బిఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను పరిశీలించడానికి వచ్చిన డిఐజి రవిప్రకాష్ విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎద్దైనా సమస్య వస్తే ప్రిసైడింగ్ ఆఫీసర్ పిలిస్తేనే పోలీసులు లోపలికి వెళ్ళాలన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల స్క్రీనింగ్ సమయంలో పోలీసులు అప్రమత్తంగా వుండాలన్నారు. అనంతరం డిఐజి రవిప్రకాష్ గంగాధరనెల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో పోలింగ్ జరిగే తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఐజి రవిప్రకాష్‌తో పాటు ఎస్పీ రిశాంత్‌రెడ్డి, చిత్తూరు నగర డిఎస్పీ శ్రీనివాసమూర్తి, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.





సదుంలో ఓటు హక్కు వినియోగించుకున్న మంత్రి పెద్దిరెడ్డి, బంగారుపాళెంలో పోలింగ్ కేంద్రం వద్ద సొమ్మసిల్లిపడిపోయిన పట్టభద్రుల ఓటరు.

# కన్నుల పండువగా నిత్యకళ్యాణం



శ్రీకాళహస్తి, మార్చి 13 ప్రభాతవార్త

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరా లయంలో పాత పూజలు, సేవలకు స్వస్తి చెప్పి కొత్తసేవలను అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయంలో ప్రస్తుతం 'నిత్యకళ్యాణానికి విశేష' స్పందన వస్తుంది. గతంలో పంచామృతాభిషేకం, పచ్చ కర్పూరాభిషేకం అనే అభిషేక సేవలుండేవి. అయితే రద్దీని పరిగణలోకి తీసుకొని సంస్కరణలు చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం నిత్యకళ్యాణోత్సవానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నారు.

నిత్యకళ్యాణం కమనీయం:

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా హిందూ సంప్రదాయానికి అద్దం పట్టే విధంగా స్వామి అమ్మవార్ల కళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు.

### ఉష్ణోగ్రతలు
13/3/2023



- తిరుపతి 34 డిగ్రీలు
- చిత్తూరు 35 డిగ్రీలు
- కుప్పం 32 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 34 డిగ్రీలు
- వెంకటగిరి 35 డిగ్రీలు
- గూడూరు 35 డిగ్రీలు

### బంగారం ధరలు
13/3/2023



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 5,270

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,749

### కోడిగ్రుడ్ల ధరలు
13/3/2023



కోడిగ్రుడ్డు :రూ.5.50

1 డజను: రూ.66.00

## వేర్వేరు ప్రాంతాల్లో
# 32 ఎర్రదుంగలు స్వాధీనం

తిరుపతి ప్రెస్‌క్లబ్, మార్చి 13 ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా బాలపల్లి రేంజ్ ప్రాంతంతలో 13, అలాగే రాజంపేట అటవీ ప్రాంతంలో 19 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ కె.చక్రవర్తి ఆదేశాల మేరకు డిఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో కె.సురేష్‌కుమార్‌రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ కె.సురేష్‌బాబు టీమ్ ఆదివారం కూంబింగ్ చేపట్టింది. సోమవారం వేకువజామున 3 గంటల ప్రాంతంలో కంగుమడుగు చేరుకోగా, అక్కడ కొందరు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు. వారి మీద టార్చ్ లైట్ వేసి లొంగిపోవాలని హెచ్చరిస్తూ వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా వారు దుంగలు వదిలి చీకట్లో పొదల మధ్య నుంచి పారిపోయారు. ఆ ప్రాంతంలో 13 ఎర్రచందనం దుంగలు కనిపించాయి. అదేవిధంగా రాజంపేట అటవీ పరిధిలో ఆర్ఐ చిరంజీవులుకు చెందిన రాఘవేంద్ర టీమ్ అన్నమయ్య జిల్లా సానిపాయ రేంజ్ పించా సెక్షన్ వద్ద కూంబింగ్ చేపట్టారు. అక్కడే జిల్లేళ్లమంద ఫారెస్ట్ బీట్ పరిధిలో నల్లబండలు, పోరాకనుమల మధ్య కొందరు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు. వారిని సమీపించడంతో అది గమనించిన స్మగ్లర్లు దుంగలను వదిలి పారిపోయారు. అక్కడ 19 ఎర్రచందనం దుంగలు లభించాయి. మొత్తం 32 ఎర్రచందనం దుంగలను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ మోహన్‌నాయక్‌లు వేర్వేరుగా రెండు ఘటనలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తూర్పు కనుపూరులో నేటి నుండి ముత్యాలమ్మ జాతర

4లో



# దొంగ ఓట్ల జాతర



## పట్టించుకోని అధికారులు
## మొక్కుబడిగా ఎన్నికల నిర్వహణ

శ్రీకాళహస్తి, మార్చి 13 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో పట్టభద్రులు ఉపాధ్యాయుల ఎంఎల్‌సి ఎన్నికలు ప్రహసనంగా సాగాయి. సోమవారం ఈ ఎన్నికలు జరిగాయి. అయితే పోలింగ్ కేంద్రాల్లో సరైన సదుపాయాల్లేదు. ఓటర్లు మండుటెండల్లో గంటల కొద్ది నిరీక్షించే పరిస్థితి చోటు చేసుకుంది. ఇక పోలింగ్ కేంద్రాల్లో కనీసం విద్యుత్ సదుపాయం లేదు. ఇక ఎన్నికలంటే అసలుఓటర్ల కన్నా నకిలీ ఓటర్లదే హవాగా మారింది. పట్టభద్రుల ఎన్నికల్లో కనీసం అక్షరజ్ఞానంలేని వారు కూడా ఓటు వేసారంటే ఇక ఈ ఎన్నికల తంతు అర్ధమౌతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికలంటే ఓ ప్రహసనంగా మారాయి. ఇక పోలింగ్‌బూత్‌లలో ఏజెంట్లు దొంగ ఓట్లకు సంబంధించి అభ్యంతరం చెప్పినా ఎన్నికల అధికారులు కానీ పోలీసులు పట్టించుకునే పరిస్థితి లేదు. దాంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

**విచ్చల విడిగా మనీ పంపిణి:**

శ్రీకాళహస్తిలోని పట్టభద్రుల ఓటర్లకు మనీ పంపిణి చేసారు. అయితే పట్టణంలోని పట్టభద్రులైన ఓటర్లకు ఓటకు రూ.500లు ఉపాధ్యాయులకు రూ.5వేలు అలాగే పట్టభద్రులైన వాలంటీర్లకు మాత్రం ఓటుకు రూ.5వేలు పంపిణి చేసినట్లు గుప్పు మంది. రెండు రోజులుగా ఓటర్ల జాబితాలను తీసుకొని ఇంటింటికి వెళ్ళి నాయకులు మని పంపిణి చేసారు. అయితే ఈ మనీ కూడా కొంత మందికిమాత్రమే అందిందనే విమర్శలు చోటు చేసుకున్నాయి. అయితే కొన్ని చోట్ల విద్యావంతులు మనీని తిరస్కరించారు. కొన్నిచోట్ల మనీ పంపిణి చేసిన వారు ఇంట్లో మహిళల వద్ద సొమ్ములు అప్పగించి వెళ్ళారు.

**నోటుకు ఓటు దాసోహమా?**

ఓటుకు నోటు ఎర చూపి కొందరిని వత్తిడితో మరి కొందరిని అధికార పార్టీ నాయకులు ప్రలోభ పెట్టారనే విమర్శలు చోటు చేసుకున్నాయి. అంతేకాక కనీస విద్యార్హత లేని వారికి కూడా ఓటు హక్కు కల్గి ఉండటాన్ని ఈ ఎన్నికల్లో గమనించారు. ఇక దొంగ ఓటర్లునిర్భయంగా ఓట్లు వేసారు. కానీ పోలింగ్ కేంద్రంలో దొంగ ఓట్లకు సంబందించి అభ్యంతరం చెప్పినా అధికారులు పట్టించుకోలేదంటే ప్రజాస్వామ్యంలో ఎన్నికల తీరు అర్ధమౌతుంది. ఇక శ్రీకాళహస్తి పట్టణంలోని పోలింగ్ కేంద్రాల వద్ద కనీసం నిలబడటానికి నీడ కూడా లేని పరిస్థితి, ఇక ఓటు వేయటానికి వెళ్ళిన వారు లోపల నీళ్ళు లేక కనీసం విద్యుత్ దీపాలు లేక ఇబ్బందులు పడ్డారు. ఎన్నికల డ్యూటీలు నిర్వహించిన ఉదోనయగులు, పోలీసులు ఎప్పుడు సాయంత్రం 4 అవుతుందా? విధులు పూర్తి చేసుకొని పోదామా? అని అరచేతిలో ప్రాణాలు పట్టుకున్నట్లు గడిపారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో ఎక్కడా పారదర్శకత, ప్రజాస్వామ్యం కనబడలేదు. ఇక ఓటు వేయటానికి వచ్చిన మగవారు, అడవారిని ఒకే క్యూలుఏర్పాటుచేయటం మరో ట్విస్ట్. సాధారణంగా మహిళలకు, పురుషులకు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేసే వారు. కానీ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఈ విధానానికి స్వస్తి చెప్పినట్లుంది. ఏది ఏమైనా ఎంఎల్‌సి ఎన్నికలుజరిగిపోయాయి.

## పోలింగ్ కేంద్రం తనిఖీ చేసిన ఎస్పీ నాగేశ్వరరావు



పాలసముద్రం, మార్చి 14 ప్రభాతవార్త: పాలసముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ తీరును ఎస్పీ నాగేశ్వరరావు తనిఖీ చేశారు. ఎస్పీ నాగేశ్వరరావు వెంట కార్వేటినగరం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్, పాలసముద్రం ఎస్ఐ సురేష్ తదితరులు వున్నారు.

## వంద శాతం పోలింగ్

పాలసముద్రం, మార్చి 13 ప్రభాతవార్త: పాలసముద్రం మండలంలో సోమవారం జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో వంద శాతం పోలింగ్ నమోదు అయ్యింది. పాలసముద్రం మండల పరిధిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంకు 10 మంది ఉపాధ్యాయులకు ఓటు హక్కు వుండగా 10 మంది ఉపాధ్యాయులు ఓటింగ్‌కు హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంకు సంబంధించి 399 ఓట్లు వుండగా 341 ఓట్లు పోల్ అయ్యాయి. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో 85 శాతం ఓట్లు నమోదు అయ్యాయి. ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వర్తించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

పలమనేరు, మార్చి 13,ప్రభాతవార్త: రాయలసీమ తూర్పు నియోజకవర్గాలైన ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. పలమనేరు నియోజకవర్గంలో పట్టభద్రులు 8041 మంది ఉండగా 6560 మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో 81.58శాతం ఓట్లు నమోదు కావడం జరిగింది.

**ఎన్నికలను ప్రత్యేకంగా పర్యవేక్షించిన ఇరుపార్టీ నేతలు:** నియోజకవర్గంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఇరుపార్టీ నేతలు ప్రత్యేకంగా పర్యవేక్షించారు.నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్తుతులను జెడ్పీచైర్మన్ శ్రీనివాసులు(వాసు),మాజీ మంత్రి అమరనాథరెడ్డి పర్యవేక్షించారు.ఉదయం నుండి నియోజకవర్గంలోని పలమనేరు,గంగవరం,పెద్దపంజాణి,బైరెడ్డిపల్లె,వి.కోటలలో జరుగుతున్న ఎన్నికలను పరిశీలించిన వారు స్థానిక నాయకులతో ఎన్నికల పరిస్థితులను తెలుసుకున్నారు. ఇరు పార్టీ నాయకుల మధ్య ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

బంగారుపాళ్యం, మార్చి 13 ప్రభాతవార్త: తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా పూర్తయ్యింది. మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్ శాతం 80.23గా నమోదు అయ్యింది. అలాగే 145 ఉపాధ్యాయ ఓట్లు వుండగా ఇందులో 134 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 92 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఓటింగ్ ప్రక్రియను పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి పరిశీలించారు. స్థానిక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నరసింహారెడ్డి, ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బూజు పట్టిన బ్రెడ్ విక్రయాలు

– కమీషనర్ ఆదేశాలతో చాట్ దుకాణం మూసివేత



చిత్తూరు, మార్చి 13 ప్రభాతవార్త: చిత్తూరు గిరింపేట రిలయన్స్ మార్ట్ వద్ద వున్న బాలాజీ చాట్ దుకాణంలో బూజు పట్టిన బ్రెడ్ అమ్మకాలు సాగిస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం కావడంతో కమీషనర్ డాక్టర్ జె.అరుణ సీరియస్ అయ్యారు. ఈ మేరకు చాట్ దుకాణంను తనిఖీ చేసి వాస్తవం అని తేలితే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్‌ను ఆదేశించారు. ఈ మేరకు దుకాణంను తనిఖీ చేసిన మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకేష్ వినియోగదారులకు నాణ్యమైన పదర్థాలనే విక్రయించాలని, పరిసరాలను పరిశుభ్రంగా వుంచాలని ఆదేశించి ఆ దుకాణంను మూసి వేయించారు. ఈ విషయంపై కమీషనర్ డాక్టర్ జె.అరుణ మాట్లాడుతూ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్ళు, ఇతర తినుబండరాల దుకాణాల్లో శుభ్రత పాటించాలని, నాణ్యమైన ఆహార పదర్థాలను విక్రయించాలని లేని పక్షంలో ట్రేడ్ లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన కమీషనర్

**చిత్తూరు, మార్చి 13 ప్రభాతవార్త:** చిత్తూరు నగర పరిధిలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను కమీషనర్ డాక్టర్ జె.అరుణ పరిశీలించారు. చిత్తూరు పిసిఆర్ ప్రభుత్వ ఉన్నతపాఠశాల,బిఎస్‌ప్రభుత్వ కన్నన్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంను పరిశీలించిన ఆమె మున్సిపల్ కార్పొరేషన్‌ఆధ్వర్యంలోపారిశుధ్యనిర్వహణ,మౌళికవసతులకల్పనతదితరాలను పరిశీలించిపోలింగ్‌కేంద్రాల ఆవరణలోపారిశుధ్యంపక్కాగావుండేలాచేసిఓటర్లకుమంచినీటిఅందుబాటులోవుండేలాచర్యలుతీసుకోవాలన్నారు.షామియానా,బారికేడ్లఏర్పాటు,మెడికల్‌డెస్క్‌లవద్దఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు.

## కుప్పంలో ప్రశాంతంగా పోలింగ్

- పట్టభద్రుల ఎన్నికలకు 84.76శాతం..ఉపాధ్యాయ ఎన్నికలకు 87.31శాతం పోలింగ్ !!
- రామకుప్పంలో బ్యాలెట్ పేపర్‌ను సెల్ఫీ తీసిన యువకుడు.. కేసు నమోదు



కుప్పం, మార్చి 13 ప్రభాతవార్త తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు సంబంధించిన ఎన్నికలు సోమవారం కుప్పం నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 8గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. కుప్పంలో ఎమ్మెల్సీ,జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, చంద్రబాబు కార్యదర్శి మనోహర్ తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కుప్పం నియోజకవర్గంలో 457 ఉపాధ్యాయ ఓట్లకు గాను 399 ఓట్లు 87.31శాతం మేర పోలయ్యాయి. అలాగే పట్టభద్రులకు సంబంధించి 7054 ఓట్లకు గాను 5979 ఓట్లు 84.76శాతం మేర పోలయ్యాయి. అర్బన్ సిఐ శ్రీధర్, ఎస్సై శివకుమార్లు పోలింగ్ కేంద్రం వద్ద గట్టి బందోబస్తు నిర్వహించారు. రామకుప్పంలో ఓ యువకుడు తాను వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేసిన దృశ్యాన్ని తన సెల్‌ఫోన్‌లో ఫోటో తీసి సోషియల్ మీడియాలో పెట్టడం వివాదాలకు దారి తీసింది. దీనిపై తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ఎన్నికల కమిషన్‌కు సైతం ఫిర్యాదు చేశారు.

**శాంతిపురం :** శాంతిపురంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి.ఉదయం 8గంటలనుంచే స్థానిక హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రారంభమైంది. మండలంలో 67 ఉపాధ్యాయ ఓట్లకు గాను 51 ఓట్లు 76.12శాతం మేర పోలయ్యాయి. అలాగే 1353 పట్టభద్రుల ఓట్లకు గాను 1128 ఓట్లు పోలయ్యాయి.మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎస్సై మునస్వామి గట్టి బందోబస్తు చేపట్టారు.

**గుడుపల్లె :** గుడుపల్లెలో శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 1057 పట్టభద్రుల ఓట్లకు గాను 890 ఓట్లు 84.20శాతం మేర పోలయ్యాయి. అలాగే ఉపాధ్యాయ ఓట్లు 72క 56 ఓట్లు 77.78శాతం మేర పోలయ్యాయి. ఎస్సై రామాంజనేయులు బందోబస్తు నిర్వహించారు.

**రామకుప్పం :** రామకుప్పం మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 1420 పట్టభద్రుల ఓట్లకు గాను 1101ఓట్లు పోలయ్యాయి. అలాగే 42 ఉపాధ్యాయ ఓట్లకు గాను 40 ఓట్లు 95.24శాతం మేర పోలయ్యాయి. కాగా రామకుప్పంలో పట్టభద్రుల ఎమ్మెల్సీకి సంబంధించి ఓ ఓటరు తన ఫోన్‌లో తాను వైకాపాకు ఓటేసిన సెల్ఫీని తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం జరిగింది. ఈ వ్యవహారంపై తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయగా ఆ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ వ్యక్తి మద్యం మత్తులో చేసిన అల్లరితో వైకాపా, దేశం నేతల మధ్య కొంత ఘర్షణ వాతావరణం ఏర్పడగా డిఎస్పీ సుధాకర్‌రెడ్డి అక్కడకు చేరుకోవడంతో నేతలు అక్కడనుంచి వెనుతిరిగారు.

**వి.కోట :** వి.కోట మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు ఆర్ఓ రమేష్‌రెడ్డి తెలిపారు. పట్టభద్రుల ఓట్లు 1752కు గాను 1445మంది 82.47శాతం మేర ఓట్లు వేశారు. అలాగే 134 ఉపాధ్యాయ ఓట్లకు గాను 125మంది 93.28శాతం మేర ఓట్లు వేశారు.

## తెదేపా రాష్ట్ర నేత శాంతారాంచే పెద్ద ఎత్తున అన్నదానం



కుప్పం, మార్చి 13 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ వైద్యం శాంతారాం సోమవారం కుప్పంలో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. తన జన్మదినం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా సుమారు 500మంది కి అన్నదానం నిర్వహించారు.తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత గోపీనాథ్, అన్న క్యాంటీన్ నిర్వాహకుడు బిఎంకె రవిచంద్ర, మాజీ టిడిపి పట్టణ అధ్యక్షుడు పిఎస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ తీరును పర్యవేక్షించిన డిఎస్పీ శ్రీనివాసమూర్తి

చిత్తూరు, మార్చి 13 ప్రభాతవార్త: చిత్తూరు పోలీస్ డివిజన్ పరిధిలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని చిత్తూరు నగర డిఎస్పీ, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఇన్‌ఛార్జీ శ్రీనివాసమూర్తి పర్యవేక్షించారు. చిత్తూరు, గంగాధరనెల్లూరు, పెనుమూరు, గుడిపాల, తవణంపల్లి, యాదమరి, ఐరాల, పులిచెర్ల, పూతలపట్టు, రొంపిచెర్ల మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్‌ను ఆయన పరిశీలించి అక్కడ విధులు నిర్వర్తిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ ప్రక్రియ పక్కాగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## పట్టభద్రులు 71 శాతం పోలింగ్

గంగాధర నెల్లూరు 13 మార్చి ప్రభాతవార్త : ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో పోలీసు వలయంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పట్టభద్రుల ఓటింగ్ 71 శాతంగా నమోదయింది. అలాగే ఉపాధ్యాయులు ఓటింగ్ 85 శాతం నమోదయింది. మండలంలోని జిల్లా ఎన్నికల అబ్జర్వర్ కోన శశిధర్ జిల్లా ఎన్నికల ఉప అధికారి జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ట్రైని స్వరూప్‌లు ఓటింగ్ సజావుగా సాగేలా పర్యవేక్షించారు. డిజిఐ ఎం.రవిప్రకాష్ , జిల్లాఎస్పీ రిశాంత్ రెడ్డి,డిఎస్‌పి కె. శ్రీనివాస మూర్తి,సిఐ గంగిరెడ్డి,స్థానిక ఎస్ఐ శ్రీనివానులు గట్టి పోలీసు బందోబస్సును ఏర్పాటు చేశారు.

## సోమలలో ప్రశాంతంగా పోలింగ్

సోమల,మార్చి13ప్రభాతవార్త మండల పరిదిలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం పట్ట భద్రులు1163 మంది ఉండగా 1108 మంది తమ ఓటును వినియోగించుకున్నారు. అదేవిధంగా 61 మంది ఉపాధ్యాయులు ఉండగా 57 మంది తమ ఓటును వేశారు. మొత్తం పట్టభద్రుల ఎన్నికలలో 86.67 శాతం, ఉపాధ్యాయ ఎన్నికలలో 93.47 శాతం ఓట్లు పోలైనాయని ఎన్నికల అధికారి అనూషా తెలిపారు. ఎన్నికల పోలింగ్ సరళిని డీఎస్పీ కృష్ణమోహన్,తహాశీల్దారు శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపీడీఓ నాగరాజులు పర్య వేక్షించారు.

## తవణంపల్లెలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

–పట్టభద్రులు 76 శాతం, ఉపాధ్యాయులు 97 శాతం నమోదు



తవణంపల్లె, మార్చి 13 ప్రభాతవార్త: తూర్పు రాయలసీమ చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల పట్టభద్రులు,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ మండలంలో ప్రశాంతంగా ముగిసింది. ం 1653 మంది పట్టభద్రుల ఓటర్లుకు గాను 1257 మంది, 58 మంది ఉపాధ్యాయుల ఓటర్లుకు గాను 56 మంది ఓటర్లు తమ ఓట్లు హక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రుల స్థానానికి 76 శాతం, ఉపాధ్యాయుల స్థానానికి అత్యధికంగా 97 శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికలను మండల ఇన్‌చార్జి తహశీల్దార్, ఎంపీడీఓలు సుశీల, హరిప్రసాద్‌రెడ్డిలు పర్యవేక్షించగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఐరాలలో ప్రశాతంగా మండలి ఎన్నికల పోలింగ్



ఐరాల, మార్చి 13 ప్రభాతవార్త: తూర్పు రాయలసీమ చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల పట్టభద్రులు,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ మండలంలో ప్రశాంతంగా జరిగింది. ఈఎన్నికలకు సంభందించి మండలంలో 1965 మంది పట్టభద్రుల ఓటర్లుకు గాను 1409 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 71.7 శాతం పోలింగ్ నమోదైంది. అలాగే 131 మంది ఉపాధ్యాయ ఓటర్లకు గాను 99 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 75 శాతం పోలింగ్ నమోదైంది. తహశీల్దార్ సుశీల, ఎంపీడీఓ నిర్మలాదేవిలు పర్యవేక్షించారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతం

యాదమరి, మార్చి 13 ప్రభాతవార్త: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. యాదమరి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ బూత్‌ల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంకు 95 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంకు 78.80 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివవాసులురెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ సుమన్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

గుడిపాల, మార్చి 13 ప్రభాతవార్త: గుడిపాల మండలంలో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గుడిపాల జడ్పీ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌లో పట్టభద్ర ఓటర్ల హడావుడి కన్పించింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి మొత్తం 1,008 ఓట్లు పోల్ కావాల్సి వుండగా 784 ఓట్లు పోల్ అయ్యాయి. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంకు 39 ఓట్లు పోల్ కావాల్సి వుండగా 36 ఓట్లు పోల్ అయ్యాయి. పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల పరిశీలకులు కోన శశిధర్, డిఎస్పీ శ్రీనివాసమూర్తి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పరిశీలించారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## కోటలో 73.2 శాతం పోలింగ్



కోట, మార్చి 13 ప్రభాతవార్త తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలు సోమవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా జరిగాయి. 73.2 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. పట్టభద్రుల ఓట్లు 2753 ఉండగా, 2021 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఓట్లు 254కు గాను 222 మంది వినియోగించుకున్నారు. కోటలోని పోలింగ్ కేంద్రాన్ని జిల్లా అడిషనల్ ఎస్పీ రాజేంద్ర పరిశీలించారు. డిఎస్పీ నందకిషోర్ పర్యవేక్షణలో సిఐ హరికృష్ణ గట్టి బందోబస్తుఏర్పాటుచేశారు.పోలింగ్‌కేంద్రాలవద్ద తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఓ భవాని పర్యవేక్షించారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద నాయకుల సందడి

కోట, మార్చి 13 ప్రభాతవార్త తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికలు సంబంధించి సోమవారం కోటలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగాయి. వైసీపీ, టిడిపి నాయకులతో పాటు యుటిఎఫ్ నాయకులు పోలింగ్ కేంద్రాలకు సమీపంలో షామియానాల కింద సందడి చేశారు. వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు కొడవలూరు ధనంజయరెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంతకుముందు తూర్పు రాయలసీమ పట్టభద్రుల వైసీపీ ఎంఎల్‌సి అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఆయన సతీమణి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ సుష్మితారెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయాన్నే నాయకులు పోలింగ్ కేంద్రాలకు సమీపంలో షామియానాలు వేసుకొని ఓటర్లకు తమ పార్టీ అభ్యర్థికే ఓటు వేయాలని సూచించడం కనిపించింది. మరోపక్క ఓటింగ్ తీరు పరిశీలనకు వెబ్‌కాస్టింగ్ విధానం ఉన్నా పోలింగ్ కేంద్రాల ప్రాంగణంలోకి టిడిపి, వైసీపీ నాయకులు రావడం, అధికారులు వారిని వెళ్లిపొమ్మని చెప్పడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఉపాధ్యాయ ఎంఎల్‌సి తరపున యుటిఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి జనార్ధనం పర్యవేక్షణలో ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్



దొరవారిసత్రం, మార్చి 13 ప్రభాతవార్త దొరవారిసత్రం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కేంద్రంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. మండల పరిధిలోని 832 గ్రాడ్యుయేట్ ఓట్లకు గాను 545 పోలవగా, 71.5 శాతం, 25 టీచర్ల ఓట్లకు గాను 24 ఓట్లు పోలయి 96 శాతం నమోదైనట్లు ఎన్నికల పీఓ తెలిపారు. ఉదయం నుంచి గ్రామాల్లోని పట్టభద్రులు ఓటు హక్కును స్వచ్ఛంధంగా వినియోగించుకున్నారు. అయితే ప్రారంభదశలో పోలింగ్ కేంద్రాల వద్ద అంతంతమాత్రంగా ఏర్పాట్లు చేయడంతో ఓటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మండుతున్న ఎండలో తాగునీటి వసతులు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి స్పందించి షామియానాలు, మంచినీటి వసతి కల్పించారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నాయుడుపేట రూరల్ సిఐ సోమయ్య, దొరవారిసత్రం ఎస్ఐ జె.తిరుమలరావులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. నిబంధనల మేరకు గట్టి చర్యలు తీసుకున్నారు. దీంతో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది.

## ఓటింగ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే సంజీవయ్య



దొరవారిసత్రం, మార్చి 13 ప్రభాతవార్త దొరవారిసత్రం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కేంద్రాన్ని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరిశీలించారు. అక్కడ ఉన్న వైసీపీ శ్రేణులతో మాట్లాడారు. ఎన్నికలు సజావుగా జరగాలని సూచనలు సలహాలిచ్చారు. ప్రతి ఒక్కరూఓటుహక్కు వినియోగించుకునేలా చూడాలని కోరారు.

## ప్రశాంతంగా ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్



చిల్లకూరు మార్చి 13 ప్రభాతవార్త చిల్లకూరు జడ్‌పి హైస్కూల్ నందు చిత్తూరు,నెల్లూరు ప్రకాశం జిల్లాలపట్టభద్రులఎన్నికలుఆర్‌డిఒకిరణ్‌కుమార్,డిఎస్‌పి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో 2 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. టీచర్లు సంబంధించి 84 ఓట్లు ఉండగా 70 ఓట్లు పోల్ అయ్యాయి. అదే విధంగా పట్టభద్రులు 1842 ఓట్లకు గాను 1201 పోల్ అయినట్లు ఎన్నికలఅదికారితెలిపారు.తహసిల్దారుజి.స్వర్ణ,ఎస్ఐబి.గోపాల్,విఐలు,పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో ప్రశాంతంగా పోలింగ్



సూళ్లూరుపేట, మార్చి 13 ప్రభాతవార్త సూళ్లూరుపేటలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి సోమవారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ ముగిసే దశలో కొద్దిపాటి ఉద్రిక్తత చోటుచేసుకున్నప్పటికీ సద్దుమణిగింది. ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఓటర్లు పెద్దసంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్థానిక బాలికల హైస్కూల్‌కు చేరుకున్నారు. పట్టభద్రులకు సంబంధించి మూడు బూత్‌లు, ఉపాధ్యాయులకు సంబంధించి ఒక్క బూత్‌లో పోలింగ్ జరిగింది. ఉదయం ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నాం కొద్దిగా మందగించినా, ముగిసే సమయానికి బాగా పుంజుకుంది. ఉపాధ్యాయులకు సంబంధించి 251 ఓట్లు ఉండగా ఇందులో 239 ఓట్లు పోలయ్యాయి. 95.22 శాతం ఓటింగ్ నమోదైంది. పట్టభద్రులకు సంబంధించి 3360 ఓట్లు పోల్ కావాల్సి ఉండగా, 2364 ఓట్లు పోలయ్యాయి. 70.35 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. సూళ్లూరుపేట ఆర్డీఓ చంద్రముని, ప్రత్యేక అధికారి, డీడీ సోషల్ వెల్ఫేర్ చెన్నయ్య, తహశీల్దార్ కె.రవికుమార్, సిఐలు వెంకటేశ్వర్లురెడ్డి, దిలీప్‌కుమార్, ఎస్ఐలు రవిబాబు, మనోజ్‌కుమార్ తమ సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. పోలింగ్ ముగిసే సమయంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పోలింగ్ బూత్‌లోకి ప్రవేశించడంతో తెలుగుదేశం పార్టీ తిరుపతిపార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులను టిడిపి నేతలు గట్టిగా ప్రశ్నించారు. పోలింగ్ కేంద్రం నుంచి వెలుపలికి వచ్చిన ఎమ్మెల్యే సంజీవయ్యతో టిడిపి కార్యకర్తలు వాగ్వివాదానికి దిగారు. ఆయన వెంట ఉన్న వైసీపీ కార్యకర్తలు పరస్పరం వాదులాడుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఈ సమయంలో మాజీమంత్రి పరసా రత్నం అక్కడికి చేరుకొని టిడిపి కార్యకర్తలకు నచ్చచెప్పి పక్కకు తీసుకెళ్లారు. అలాగే ఎమ్మెల్యే సంజీవయ్య వైసీపీ వారిని కూడా వాగ్వివాదానికి వెళ్లకుండా అడ్డుకొని శాంతింపచేశారు. మొత్తంమీద పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

## తడలో ప్రశాంతంగా ఎంఎల్‌సి ఎన్నికలు

తడ, మార్చి 13 ప్రభాతవార్త తడలో సోమవారం పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎంఎల్‌సి స్థానాలకు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యాయి. అయితే ఎన్నికల కేంద్రాల సమీపంలో రాజకీయ కోలాహలం కనిపించింది. మండల పరిధిలోని వివిధ పార్టీల నాయకులు చాలారోజుల తర్వాత సందడి చేశారు. అధికార వైసీపీ, ప్రధాన ప్రతిపక్షం టిడిపిలతో పాటు ఇతతర పార్టీల నాయకులు కూడా షామియానాలు వేసుకొని ఓటర్లకు స్లిప్పులు ఇస్తూ దూరం నుంచే ప్రచారం చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం, ఎంఆర్‌సి భవనాల వద్ద పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. తిరుపతి జిల్లా అధికారుల ఆధ్వర్యాన ఎన్నికలు ప్రశాంతంగా పూర్తి చేశారు. తడలో పట్టభద్రులకు సంబంధించి 1040 మంది ఓటర్లు నమోదై ఉండగా, అందులో 835 మంది సోమవారం ఓట్లు వేశారు. ఈ పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం నుంచే పట్టభద్రులు బారులు తీరారు. కొన్ని ప్రైవేటు కంపెనీలు సెలవులు ప్రకటించకపోవడంతో ఉదయం నుంచి అక్కడ పనిచేసే పట్టభద్రులు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. కొంతమంది యూనిఫాంతోనే పోలింగ్ కేంద్రాలకు రావడం విశేషం. ఉపాధ్యాయులకు సంబంధించి కేవలం 20 మంది ఓటర్లు మాత్రమే నమోదై ఉండగా, అందులో 18 మంది సోమవారం ఓట్లు వేశారు. ఎన్నికల అధికారి, తహశీల్దార్ ఎస్.రామయ్య ప్రశాంతంగా పోలింగ్ సిబ్బంది సహకారంతో ఓట్లు నమోదయ్యేలా చూశారు. ఎస్ఐ జె.పి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కొనసాగింది.

## గంజాయి స్మగ్లర్ల అరెస్ట్



గూడూరు, మార్చి 13 ప్రభాతవార్త గూడూరు పట్టణంలోని దిగువవీరారెడ్డిపల్లి ప్రాంతంలో సోమవారం ఉదయం నిషేధిత గంజాయి రవాణా, సరఫరాచేస్తున్న ముగ్గురిని ఎస్ఇబి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సెబ్ సిఐ విజయకుమార్ మీడియా సమావేశంలో వివరాలు తెలియజేశారు. తిరుపతి జిల్లా సెబ్ అధికారుల ఆదేశాలమేరకు దిగువ వీరారెడ్డిపల్లి ప్రాంతంలో నివసిస్తున్న షేక్ అబ్దుల్ రహీం ఇంట్లో సోదాలు నిర్వహించి నాలుగు కేజీలగంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతనికి గంజాయి సరఫరా చేసిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన మల్లోజు స్వరూప, తూర్పాటి రాములను అరెస్టు చేశారు. విచారణలో భాగంగా తుని, నర్సీపట్నం ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చి అబ్దుల్ రహీం ద్వారా అమ్మకాలు జరుపుతున్నారని, నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నామని తెలిపారు. సెబ్ దాడుల్లో ఎస్ఐ శేషమ్మ, హెడ్ కానిస్టేబుల్ కిరణ్‌సింగ్, కానిస్టేబుళ్లు రమేష్, ప్రసాద్, రాంప్రసాద్, బాషా, రవి, కృష్ణయ్య పాల్గొన్నట్లు తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్



గూడూరు, మార్చి 13 ప్రభాతవార్త తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో సాధారణ ఓటురులాగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, వైసీపీనేత, పారిశ్రామికవేత్త పొనకా శివకుమార్‌రెడ్డిలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టణంలోని ఐసిఎస్ రోడ్డు ప్రాంతంలో పంచాయతీ రాజ్ కార్యాలయంలో ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆ సమయంలో ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావుతో వారు కొద్దిసేపు మాట్లాడారు. వారి వెంట వైసీపీ నాయకులు బాలిబోయిన రమేష్, కోదండరామయ్య, గోపీయాదవ్, అన్నం మురళి, అభిమానులు ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే పాశం

గూడూరు, మార్చి 13 ప్రభాతవార్త తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీదే విజయమని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. సోమవారం తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో సాధారణ ఓటరుగా ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. క్యూలైన్‌లో మహిళలు ఎక్కువగా ఉండటంతో ముందుగా మహిళా ఓటర్లకు ఆయన అవకాశం కల్పించారు. క్యూలైన్‌లో ఉండి ఆయన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎంతో నమ్మకంగా ఉండే కంచర్ల శ్రీకాంత్‌కు విజయం వరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## గూడూరులో ప్రశాంతంగా ముగిసిన ఎంఎల్‌సి ఎన్నికలు

గూడూరు, మార్చి 13 ప్రభాతవార్త గూడూరులో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. పట్టణంలోని ఐసిఎస్ రోడ్డులో ఉన్న పంచాయతీరాజ్ కార్యాలయంలో నాలుగు, మండల పరిషత్ కార్యాలయంలో మరో రెండు పోలింగ్ కేంద్రాలను పట్టభద్రుల కోసం ఏర్పాటు చేశారు. అలాగే మండల విద్యావనరుల కేంద్రంలో ఉపాధ్యాయుల కోసం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం నుంచి ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. కొన్ని కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరారు. డివిజన్ వ్యాప్తంగా 18వేల 700 మంది పట్టభద్రులు ఉండగా, 1345 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, కమిషనర్ సాయినాథ్‌మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

నాయుడుపేట, మార్చి 13 ప్రభాతవార్త నాయుడుపేట ప్రాంతంలో పట్టభద్రులు, ఉపాధ్యాయల ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ బూత్‌ల వద్ద ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అధికారులు, పోలీసులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. సోమవారం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవడంతో ఆసక్తి చూపించారు. నాయుడుపేట మండలంలో పట్టభద్రుల ఓట్లు 4843కు గాను 68.53 శాతం పోలైనట్లు అధికారులు తెలిపారు. అలాగే ఉపాధ్యాయులకు సంబంధించి 380 ఓట్లకు గాను 92.63 శాతం నమోదైనట్లు తెలిపారు.

## ఓజిలిలో ప్రశాంతంగా ముగిసిన ఎంఎల్‌సి ఎన్నికలు



ఓజిలి, మార్చి 13 ప్రభాతవార్త ఓజిలిలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఓజిలి రెవెన్యూ కార్యాలయం, విద్యాశాఖ కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం నుంచి ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఓజిలి మండలంలో 1031 మంది పట్టభద్రులు ఉండగా, 58 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. సోమవారం సాయంత్రానికి పట్టభద్రుల 709 మంది ఓటు హక్కు వినియోగించుకోగా ఓటింగ్ శాతం 68.76 శాతం నమోదైంది. ఉపాధ్యాయులు 56 మంది ఓటు హక్కు వినియోగించుకోగా, 93.10 శాతం ఓటింగ్ నమోదైంది. పోలింగ్ కేంద్రాల పరిశీలన అనంతరం నాయుడుపేట సీఐ వైవీ సోమయ్య, ఓజిలి తహశీల్దార్ డి.లాజరస్, ఎస్ఐ డి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు.

## తొట్టంబేడు మండలంలో ప్రశాంతంగా పోలింగ్

–సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం

తొట్టంబేడు, మార్చి 13 ప్రభాతవార్త



ఎంఎల్‌సి, పట్టభద్రుల ఓటర్లకు సంబందించి సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. తొట్టంబేడు జిల్లా పరిషత్ పాఠశాలలో ఒక పట్టభద్రుల పోలింగ్ కేంద్రం, ఒక ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం మాత్రమే ఏర్పాటు చేశారు. దీంతో పోలింగ్ వేసేందుకు పట్టభద్రుల అభ్యర్ధులు బారులు తీరారు. ఓట్లకు సౌకర్యాలు కల్పించడంలోఅధికారులు పూర్తి స్థాయిలో విఫలమయ్యారు. పోలీసులు కూడా మండుటెండలో విధులు నిర్వహించాల్సి రాగా వారికి, విఆర్‌ఓలకు, మహిళా పోలీసులకు ప్రత్యేకంగా బస కల్పించేందుకు షామియానాలు వేశారు. తొట్టంబేడు పోలింగ్ కేంద్రంలో మొత్తం పట్టభద్రుల ఓటింగ్‌శాతం 82గా నమోదైంది. ఇక టీచర్లు 29మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. అయితే ఓదశలో అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులు పోలింగ్ కేంద్రంవద్దకు వస్తుండడంతోగమనించిన పోలీసులు వారిని పోలింగ్ కేంద్రానికి దూరంగా ఉండేలా సిఐ విక్రమ్ ఆధ్వర్యంలో ఎస్ఐ రాఘవేంద్ర,సిబ్బంది చర్యలుతీసుకున్నారు. మండల వైకాపా సీనియర్ నాయకులు ఉన్నంవాసుదేవనాయుడు, కన్నలి ప్రభాకర్‌రెడ్డి, పలువురు మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు,మరోవైపు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు గాలిచలపతినాయుడు, కార్యకర్తలు పోలింగ్‌శాతాన్ని పరిశీలించారు. తొట్టంబేడు పోలింగ్ కేంద్రాన్ని ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి సందర్శించి పోలింగ్ సరళిని తెలుసుకున్నారు.

## ఘనంగా భాష్యం స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ వేడుకలు

శ్రీకాళహస్తి మార్చి 13 ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో ఉన్న భాష్యం స్కూల్‌లో జోనల్ ఇన్‌ఛార్జి యల్.లక్ష్మణరావు ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ వై.ఉదయ కుమార్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఎంతో చక్కగా గ్రాడ్యుయేషన్ వస్త్రాలు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా స్కిట్ కళాశాల అసిస్టెంట్ ప్రొపెసర్ డాక్టర్ విజయశేఖర్‌రెడ్డి, భాష్యం జడ్‌సిఓ బిందుమాధవిలు ముఖ్యఅతిధిగా విచ్చేశారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ..ఆర్డీవో

తొట్టంబేడు, మార్చి 13 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని 8మండలాలైన శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లోని 8 మండలాల పరిధిలో పట్టభద్రులు 15,043 మందికి ఓట్లున్నాయి. ఉపాధ్యాయులు 811 మంది ఉన్నారు. వీరిలో పట్టభద్రులు 11,683 మంది ఓటు హక్కును వినియోగించుకొని 77.66 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో రామారావు తెలిపారు. అయితే ఉపాధ్యాయులు 97.4 శాతం అంటే 811 మందికి గాను 768మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల ప్రక్రియను శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రామారావు,తహశీల్దార్ జరీనాలు పర్యవేక్షించారు. ఎన్నికల నిర్వహణకు డివిజన్ పరిధిలో మొత్తం 25 పోలింగ్ స్టేషన్లను శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు,రేణిగుంట, నాగలాపురం, నారాయణవనం, కెవిబిపురం, పిచ్చాటూరు మండలాల్లో పోలీసులు బందోబస్తుతో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించామన్నారు. బ్యాలెట్‌బాక్సులను చిత్తూరు జిల్లా కేంద్రానికి పోలీసు బందోబస్తు మధ్య తరలిస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఆర్డీవో రామారావు పరిశీలించారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాలలో మున్సిపల్ కమిషనర్ బాలాజీనాయక్,ఎస్ఐ శివయ్య తదితరులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలుతీసుకున్నారు. అయితే మండుటెండలోనే పట్టభద్రులు, టీచర్లు ఓటువేసేందుకు నిరీక్షించాల్సి వచ్చింది. సరస్వతీబాయి పాఠశాల వద్ద టుటౌన్ సిఐ భాస్కర్‌నాయక్, ఎస్ఐ మహేష్, బాలికోన్నత పాఠశాల వద్ద రూరల్‌ఎస్ఐ వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు.

## ప్రశాంతంగా పెద్దల సభ ఎన్నికలు

నగరి, మార్చి 13 ప్రభాతవార్త:



తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికలు నియోజకవర్గంలో సోమవారం ప్రశాంతంగా జరిగింది. పట్టభద్రుల ఓటింగ్‌లో 83.27 శాతం, ఉపాధ్యాయుల ఓటింగ్‌లో 93.02 శాతం ఓట్లుపోలయ్యాయి. పార్టీల చిహ్నాలు లేకుండా అభ్యర్థుల ప్రాధాన్యత ఆధారంగా జరిగే ఎన్నికలు కావడం, ఒక్కొక్కరు ఓటరు స్లిప్పుపై ప్రాధాన్యత ఆధారంగా కొందరికి అంకెలు గుర్తించాల్సి రావడంతోపోలింగ్‌కు సమయం పట్టింది. దీంతో జనం పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. అలాగే నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ నగరిలోని పోలింగ్ బూతుల వద్ద ఎమ్మెల్సీ ఓటింగ్ సరళి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నగరి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నగరి, మండల మున్సిపల్‌కు సంబంధిత 5 బూతుల్లోను, పుత్తూరు డిగ్రీ కళాశాలలోపుత్తూరు మున్సిపల్, మండల పరిధికిచెందిన 5 బూతుల్లోను, విజయపురం, నింద్ర, వడమాలపేట మండలాల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో రెండు బూతుల చొప్పున 6 బూతుల్లో పోలింగ్ జరిగింది. ఉదయం 10 గంటల వరకు మందకొడిగా సాగిన పోలింగ్ ఆపై వేగం పుంజుకుంది. పసి బిడ్డల తల్లులు, దివ్యాంగులు ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొనడం ప్రత్యేకంగా నిలిచింది. ఆర్డీవో సృజన పోలింగ్ సరళిని ఎప్పకటిప్పుడు పరిశీలిస్తూ అధికారులకు తగిన సలహాలు, సూచనలు అందించారు. నగరి డివిజన్‌లో డీఎస్పీ రవికుమార్ పోలింగ్‌కేంద్రం వద్దే ఉంటూ భద్రతా చర్యలను పర్యవేక్షించారు. వీరితో పాటు మున్సిపల్‌కమిషనర్ వెంకట్రామిరెడ్డి, తహసీల్దార్‌లు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకట్రాయులు, నాగరాజు, ఎంపీడీవోలు చంద్రమౌళి, సతీష్, వేణు, పుత్తూరు డివిజన్‌లో ఇన్‌చార్జి డీఎస్పీ రామరాజు, తహసీల్దార్ సుబ్రహ్మణ్యం ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



సత్యవేడు, మార్చి 13,ప్రభాతవార్త:

సత్యవేడు ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ఉదయం ప్రారం భమై సాయంత్రం వరకు సజావుగా సాగింది. అధికారులు పకడ్బందిగా ఏర్పాట్లు చేయడంతో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. పట్టభద్రులకు సంబంధించి 1394 ఓటర్లు ఉండగా 1145 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిగిలిన 249 మంది పట్టభద్రులు ఎన్నికలకు దూరంగా ఉండిపోయారు. అలాగే ఉపాధ్యాయులకు సంబంధించి 44మంది ఓటర్లు ఉండగా 42మంది తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు.

## ఘనంగా కవియిత్రి మొల్లమాంబ 583వ జయంతి వేడుకలు

తిరుపతి (క్రీడ), మార్చి 13, ప్రభాతవార్త

కవియిత్రి మొల్లమాంబ సాహిత్య పీఠం ఆధ్వర్యంలో ఆత్మకూరు మొల్లమాంబ జయంతిని ఘనంగా సోమవారం కవియిత్రి మొల్లమాంబ విగ్రహం దగ్గర నిర్వహించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి పూలమాలలతో ఘనంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో కవియిత్రి మల్లమాంబ సాహితీ పీఠం చైర్మన్ బివి కేశవులు ఉడయార్, శాలి వాహన కార్పొరేషన్ డైరెక్టర్ బండారుపల్లి జమున కేశవులు, బిసి సంఘర్షణ సమితి అధ్యక్షులు బసగాని లక్ష్మయ్య యాదవ్, ఆర్‌జెయుపి అధ్యక్షులు, బిసి చైతన్య వేదిక కన్వీనర్ గోపాల్, తిరుపతి కోపరేటివ్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్, అధికార భాషా సంఘం సభ్యురాలు డాక్టర్ డి. మస్తానమ్మ, రజక నాయకులు అక్కినపల్లి లక్ష్మయ్య, బిసి సంఘర్షణ సమితి నాయకులు సాకం ప్రభాకర్, కవియిత్రి మొల్లమాంబ సాహితీ పీఠం సభ్యులు శాలివాహన సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా కార్యదర్శి సిగిచర్ల రోశయ్య, శాలివాహన యువ నాయకులు తేనెపల్లి లోకేష్, తిరుపతి శాలివాహన సంక్షేమ సంఘం నాయకులు వెంకటేష్, ఎస్‌వి యూనివర్సిటీ ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ వెంకటేశ్వర్లు,యువజన నాయకుడు తంజావూరు హరీష్ బాబు, యువజన నాయకుడు పొన్న విజయభాస్కర్, యువజన నాయకుడు పొన్న మురళి, యువజన నాయకుడు హేమంత్ యాదవ్, న్యాయమూర్తి వెంకటేష్, బిసి సంఘాల నాయకులు, తిరుపతిలోని అనేక రంగాల రాజకీయవేత్తలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో "ఎంఎల్‌సి" ఎన్నికల పోలింగ్

టీచర్స్ 88 శాతం .. గ్రాడ్యుయేట్స్ 75.85 శాతం

తహశీల్దార్ శిరీషా

చంద్రగిరి, మార్చి 13 ప్రభాతవార్త:



తహశీల్దార్ శిరీషా, సిఐ ఓబులేష్ పర్యవేక్షణలో సోమవారం జరిగిన ఎంఎల్‌సి ఎన్నికలు పోలీసుల పహార నడుమ ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ కొరకు 3 బూత్‌లను ఏర్పాటు చేసినప్పటికీ మందకొడిగా సాగింది. టీచర్స్ 175 మంది ఓటర్లు కాగా 154 (88 శాతం), గ్రాడ్యుయేట్స్ 2212 ఓటర్లు కాగా 1678 మంది 75.85 శాతం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిఐ గస్తీ నిర్వహించారు. పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్లు వరకు 144 సెక్షన్ అమలు చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎస్ఐలు వంశీధర్, రవీందర్, పోలీసు బలగాలు, రెవె న్యూ యంత్రాంగంవిఆర్‌ఓలునాగరాజు, వాసు, మునస్వామి, అశోక్‌కుమార్, కిరణ్, నిశాంత్, పురు షోత్తం, వెంకన్న నాయుడు, విష్ణువర్దన్, విజయ్‌కుమార్, శ్రీనివాసులు, వెంకటేష్, విఆర్‌ఏలుతమ సేవలందిం చా రు.

***–పోలింగ్ సరళిని పరిశీలించిన పులివర్తి నాని, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి***

ఎంఎల్ఏ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సోమవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని, తిరుపతి రూరల్ ఎంపిపి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించారు. టవర్ క్లాక్ వద్ద కాసేపు తమ పార్టీ నాయకులతో మాట్లాడి వెళ్ళారు. అదేవిధంగా బిజెపి తిరుపతి పార్లమెంట్ కార్యాలయ ఇన్‌చార్జ్ కె.వెంకటముని, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుబ్రమణ్యం యాదవ్, మాజీ సర్పంచ్ మునిగంగిరెడ్డి పర్యవేక్షించారు.

## నాణ్యతా ప్రమాణాలతో సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ నిర్మాణ పనులు

డిపిఓ ఆదెం రాజశేఖర్ రెడ్డి

చంద్రగిరి, మార్చి 13 ప్రభాతవార్త:



సాలిడ్ వెస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని డిపిఓ ఆదెం రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నరశింగాపురంలో నిర్మాణ దశలో వున్న ఎస్‌డబ్ల్యుపిసి పనులను సోమవారం ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జగనన్న శాశ్వత భూరక్ష, భూహక్కు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓపిఆర్‌డి శశిరేఖ పనుల పురోగతిని వివరించారు. అదేవిధంగా స్వామిత్వ గ్రామకంఠం మ్యాప్‌ను పరిశీలించారు. పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను అడిగితెలుసుకున్నారు. సర్పంచ్ చెంచురత్నం, గిరిధర్, బాలాజీ పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి దాతల వితరణ

నరశింగాపురం నుండి రూ.6,66,398/–లు

చంద్రగిరి, మార్చి 13 ప్రభాతవార్త:



చంద్రగిరి గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ వారి ఆలయ పునర్నిర్మాణానికి దాతలు తమ వంతు వితరణలతో సహకరిస్తున్నారు. ఈ మేరకు సోమవారం నరశింగాపురంకు చెందిన మాజీ ఎంఎల్ఏ రెడ్డివారి రాజశేఖర్ రెడ్డి, రెడ్డివారి ప్రీతమ్ రెడ్డి రూ.1,75,776/–లు అందజేశారు. అదేవిధంగా దివంగత విశ్వనాథ రెడ్డి కుమారుడు పి.సాయిశ్రావణ్ రెడ్డి రూ.50,116/–లు, దుర్గం కమలాకర్ రూ.51,116/–లు విరాళం అందజేశారు. అదేవిధంగా గ్రామస్థులు తమవంతుగా రూ.3,89,390/–లు సమకూర్చి అందించగా, మొత్తం నరశింగాపురం గ్రామం తరపున రూ.6,66,398/–లు ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డికి అందజేశారు. ఈ క్రమంలో ఈ సందర్భంగా దాతలకు అమ్మవారి దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థప్రసాదాలు అందజేశారు. సర్పంచ్ చెంచురత్నం శెట్టి, కె.మాదవరెడ్డి, సి.వెంకటమునిరెడ్డి కె.ఈశ్వర్ రెడ్డి, సుదర్శనం శెట్టి, మల్లికార్జున్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్

రామచంద్రాపురం, మార్చి 13 ప్రభాతవార్త:



కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలు పోలింగ్ ప్రశాంతంగా ముగిశాయి. కమ్మకండ్రిగ పోలింగ్ కేంద్రాన్ని పోలీసు అధికారులు సమస్యాత్మక కేంద్రంగా గుర్తించారు. ఎస్ఐ గిరిబాబు ఆధ్వర్యంలో సోమవారం పోలింగ్ కేంద్రాల వద్ద (144 సెక్షన్) పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టారు. పట్టభద్రులు 1302 మంది ఓటర్లు కాగా 1009 మంది, టీర్లు 27 మంది ఓటర్లు కాగా 26 మంది తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకున్నారు.

## కాపు కార్పొరేషన్ చైర్మన్‌చే ఆర్కాట్ కృష్ణప్రసాద్‌కు సన్మానం

తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 13 ప్రభాతవార్త:



కాపు సంక్షేమసేన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు,రాధా రంగా మిత్రమండలి జిల్లా అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్‌ను కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు పుష్పగుచ్ఛం,దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. సోమవారం తాడేపల్లిలోని కాపు కార్పొరేషన్ కార్యాలయంలో చైర్మన్‌ను ఆర్కాట్ కృష్ణప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుపతిలో బలిజభవన్ నిర్మాణ పనులను చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. అనంతరం కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు మాట్లాడుతూ కృష్ణప్రసాద్ మొదటగా రంగాకు వీరాభిమాని అని,అలాగే రాయలసీమలో రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడిగా రంగా ఆలోచనలు, సేవాగుణం ఉందన్నారు. ఇలాంటి సమాజసేవ గుణం ఉన్నవాళ్లు కాపు కులంలో పుట్టి కాపు సంఘాలకు నాయకత్వం వహిస్తూ కాపుల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌బాబు, జొన్న వెంకటేష్, మహేష్, సురేష్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లపై విచారణ జరిపించాలి..

బొజ్జలసుధీర్‌రెడ్డి డిమాండ్

శ్రీకాళహస్తి, మార్చి 13 ప్రభాతవార్త



దొంగ ఓట్ల ఘటనపై విచారణ జరిపించాలని తెదే పా నాయకులు, కార్యకర్త లపై దాడిచేసిన వారిపై రౌడీషీట్ తెరవాలని ఎన్ని కల సందర్భంగా జిల్లా వ్యా ప్తంగా జరిగిన ఘటనలపై ప్రత్యేక కమిటీ వేసి విచా రణ జరిపించాలని ప్రతి పక్ష పార్టీల వారిపై దాడులు దౌర్జన్యం చేసిన వారిపై రౌడీషీట్ ఓపెన్ చేయాలని తెలుగుదేశంపార్టీ నియోజకర్గ ఇన్‌చార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో శాంతిభద్రతలు పూర్తిగా నశించి పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శాసనమండలి ఎన్నికల సందర్భంగా శ్రీకాళహస్తి, తిరుపతి, సత్యవేడు నియోజకవర్గాల్లో అధికార పార్టీ దౌర్జన్యాలకు పాల్పడి విచ్చలవిడిగా దొంగ ఓట్లు వేసుకున్నారనిఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగ ఓటర్లను అడ్డుకోవడానికి ప్రయత్నించిన తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై దాడులు దిగారన్నారు. అదేవిధంగా కొన్ని చోట్ల తమ పార్టీకి చెందిన వాహనాలను ద్వంసం చేశారన్నారు. ఈఘటనలపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పట్టభద్రులు ఎన్నికలకు సంబందించి 11,020మంది ఓటర్లు ఉండగా, ఇందులో 2,500కు పైగా అనర్హులైన వారిని ఓటర్లుగా చేర్చారని తెలిపారు. ప్రశాంతంగా ఉండే శ్రీకాళహస్తిలో ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి అధికారం అడ్డంగా పెట్టుకుని శాంతిభద్రలకు విఘాతం కల్పిస్తున్నారన్నారు. త్వరలోనే వైకాపా ప్రభుత్వానికి ప్రజలే బుద్దిచెప్తారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

నింద్ర,మార్చి 13 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన తూర్పు రాయసీమ పట్టభద్రలు,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసింది. మండలంలో పట్టభద్రులు 693కి గాను 608 మంది 88శాతం,టీచర్స్ 41గాను 39 మంది 95శాతం ఓటుహక్కు వినియోగించుకున్నారు. నగరి రూరల్ సిఐ రాజశేఖర్,యస్ఐ వెంకటసుబ్బమ్మ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రశాంతం ఎన్నికలు నిర్వహించినారు. నింద్ర తహశీల్దారు నాగరాజు,యంపిడిఓ వేణు,ఆర్ఐ కళావతి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

పుత్తూరు, మార్చి 13 ప్రభాతవార్త :

పుత్తూరు, మార్చి 13 ప్రభాతవార్త : మండలంలో సోమవారం జరిగిన పట్టభద్రులు, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. స్థానిక డిగ్రీ కాలేజీలో టీచర్లకు ఒక పోలింగ్ బూత్, పట్టభద్రుల ఓట్లకు నాలుగు మొత్తం 5 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. పోలింగ్ ముగిసేటప్పటికి మండలంలో 2838 ఉపాధ్యాయుల ఓట్లకు గాను 2338 ఓట్లు పోలయ్యాయి. 318 టీచర్ల ఓట్లకు గాను 298 ఓట్లు పోలయ్యాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికలతో రాజకీయ వేడి : గాలి భానుప్రకాశ్

విజయపురం, మార్చి 13 ప్రభాతవార్త :



ఎమ్మెల్సీ ఎన్నికల నుంచి రాజకీయ వేడి పుంజుకుంటుందని నగరి టిడిపి ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన విజయపురంలో ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని పరిశీలించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడురమేష్‌రాజు,ప్రధాన కార్యదర్శి బాబు యాదవ్, రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి చుక్కా ధనంజయ యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు గుణభూషణమ్మ, నాయకులు వేణుగోపాలనాయుడు, మహేంద్రన్, గుణశేఖర్‌రెడ్డి, గోవిందరాజులు, కపిల్, బాబునాయుడు, బొబ్బిలి, ముని భాస్కర్‌రాజు, సెల్వం, రవిచంద్రారెడ్డి, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

విజయపురం, మార్చి 13 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన విజయపురం ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. చంటి బిడ్డలను సైతం తీసుకుని వచ్చి ఓటు సద్వినియోగం చేసుకున్నారు. సిఐ రాజశేఖర్, ఎస్ఐ నరేశ్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ ముగిసే సమయానికి సుమారు 70 మంది ఓటర్లు వుండడంతో వారికి టోకన్లు ఇచ్చి పోలింగ్ ముగించారు. పోలింగ్ కేంద్రాన్ని ఆర్డిఓ సుజన, తహశీల్దారు వెంకట్రాయులు, ఎంపిడిఓ సతీష్ పర్యవేక్షించారు. పోలింగ్ సరళిని టిడిపి నాయకులు గాలి భానుప్రకాశ్, వైసిపి నాయకులు కుమారస్వామిరెడ్డి పరిశీలించారు.

## వడమాలపేటలో 82 శాతం పోలింగ్

వడమాలపేట, మార్చి 13 ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ వడమాలపేట మండలంలో ప్రశాంత వాతావరణంలో జరిగింది. 82 శాతం పోలైనట్లు తహసీల్దార్ సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలో 821 మంది పట్టభద్రుల ఓట్లు ఉండగా 672 పోలయ్యాయి. అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గంలో మండలంలో 64 ఓట్లు ఉండగా 55 ఓట్లు పోలయ్యాయి. ఎస్ఐ రామాంజనేయులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నగరి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ వడమాలపేటకు వచ్చి పోలింగ్ సరళిని పరిశీలించారు.

## శాస్త్రోక్తంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

వడమాలపేట, మార్చి 13 ప్రభాతవార్త:



మండలంలోని ఓబీఆర్ కండ్రిగ వెదళ్ళ చెరువు వద్ద వెలసిన ఉమాశంకర్‌ల దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో నిర్వహించారు. సోమవారం ఉదయం పరమేశ్వరుడి మహాలింగానికి రుద్ర గమకాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాలతో ధ్వజస్తంభ ప్రతిష్టాపన వైభవంగా నిర్వహించారు. డి.సుధాకర్, సుశీల ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే ఉమాశంకర్‌ని ఆలయం ఎదురుగా మహానందీశ్వరుని విగ్రహాన్ని ప్రతిష్టింపచేశారు. ఉభయ దాతలుగా జి. వెంకట్రాజు, ప్రతిమల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి పార్వతీ సమేత ఉమాశంకర్‌ల ఉత్సవ విగ్రహాలను విశేషంగా అలంకరింపచేసి ఊరేగింపు నిర్వహించారు. భక్తులు నారికేళ కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## బహుజన సాహిత్య అకాడమి వారిచే క్రీడా రత్న అవార్డు అందుకున్న రాజేష్

తిరుపతి (క్రీడ), మార్చి 13, ప్రభాతవార్త



బహుజన సాహిత్య అకడమి వారు మార్చి 12వ తేది తిరుపతిలో సిపిఎం హాల్ నందు నిర్వహించిన సౌత్ ఇండియా బహుజన రైటర్స్ 6వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో బిఎస్‌పి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, కార్యదర్శి సుబ్రమణ్యం చేతులు మీదుగా జెన్ అకాడమి జిల్లా జూడో సంఘం అధ్యక్షులు రాజేష్ క్రీడారత్న అవార్డు అందుకున్నారు. అనంతరం విప్లవ కవి, గాయకులు గద్దర్‌తో అవార్డుని పంచుకొంటూ ఆయన ఆశీర్వాదం రాజేష్ తీసుకున్నారు. జెన్ అకాడమి చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి, కార్యదర్శి కిరణ్ కుమార్, కోచ్ గోపి, మురళి నాయక్‌లు రాజేష్‌కి అభినందనలు తెలిపారు.

## కేవీబీ పురంలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

కేవీబీ పురంలో 83.45 శాతం పూర్తి



**కేవీబీ పురం, మార్చి 13 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కేవీబీ పురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎమ్మెల్సీ ఎన్నికలు మొత్తం ఓట్లు 10021 ఓట్లుకు గాను 852 ఓట్లు పోలయ్యాయి. పట్టభద్రుల గ్రాడ్యుయేట్ మొత్తం ఓట్లు 10003 ఓట్లు ఇందులో పోలైనవి మొత్తం 836 ఇందులో పురుషులు 599, మహిళలు 237, భద్రులు 10003 మందికి గాను 836 పోలైన శాతం 8.15 పోలైందన్నారు. ఉపాధ్యాయ మొత్తం ఓటు 18కి గాను 16 పోలైనవి 15 మంది మగవారు, మహిళలు ఒకటి మొత్తం 16 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలైన 89 శాతం పోలైందని పోలింగ్ అధికారులు చంద్రశేఖర్, భారతిలు తెలిపారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా పుత్తూరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్, ఎస్ఐ చర్యలు చేపట్టారు. ద్వారకనాథరెడ్డి, ఎంపీడీవో రామచంద్రయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుబ్రహ్మణ్యం యాదవ్, వీఆర్ఏ మునిగోపాల్, ఈశ్వరయ్య, మునిభాస్కర్, తదితరులు ఎన్నికల సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు వెళుతురు, విద్యుత్ సరఫరా తదితర సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

చివరి నిమిషంలో వైసీపీ, టీడీపీ మధ్య వాదోపవాదాలు

పోలీసుల ప్రమేయంతో సర్దుమణిగిన సమస్య



**రేణిగుంట, మార్చి 13 ప్రభాతవార్త:** ఉపా ధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రేణి గుంట పోలింగ్ స్టేషన్‌లో సోమవారం ప్రశాంతం గా ముగిశాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకున్నారు. రేణిగుంట బాలుర ఉన్నత పాఠశాలలో 4 పోలింగ్ బూత్‌లను అధికారులు ఏర్పాటు చేశారు. వీటిలో మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఒకటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీల కోసం కేటాయించారు. వైసీపీ, టీడీపీ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో మోహరించినప్పటికి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ రామచంద్ర పర్యవేక్షణలో అర్బన్ సీఐ రామచంద్రన్‌రెడ్డి, గాజులమండ్యం ఎస్ఐ తమ సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రత చేపట్టారు. ఎమ్మెల్సీ పట్టభద్రులకు సుమారు 71.21 శాతం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 95.23 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మధ్యాహ్నం పట్టభద్రులు వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపీ గురుమూర్తి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితో కలిసి పోలింగ్ జరుగుతున్న ప్రాంతాలను సందర్శించారు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ డా. సిపాయి సుబ్రహ్మణ్యం, వైసీపీ మండల ఇన్‌చార్జి పవిత్రరెడ్డి, పోలింగ్ బూత్‌లు సందర్శించారు. టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి, పోలింగ్ సెంటర్ వచ్చి టీడీపీ నేతలను కలిశారు. పోలింగ్ చివరి దశలో వైసీపీ, టీడీపీ నేతలకు స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసిన పరిస్థితులు విషమించకుండా ఇరువర్గాల వారిని శాంతింప చేశారు.

## ఆర్ఆర్ఆర్ టీంకు మంత్రి రోజా అభినందనలు

నగరి, మార్చి 13 ప్రభాతవార్త:

తెలుగు పాట ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్లిన ఆర్ఆర్ఆర్ టీంకు మంత్రి రోజా అభినందనలు తెలిపారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్ చిత్రంలోని నాటునాటు అనే పాట తెలుగు పాట ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్లి ఆస్కార్ వేదికపై రెపరెపలాడించిందన్నారు. తెలుగువారి కీర్తిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన దర్శకుడు రాజమౌళికి, సంగీత దర్శకుడు కీరవాణికి, నటీనటులకు, ఆర్ఆర్ఆర్ చిత్ర బృందానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు.

## గూడూరులో ప్రశాంతంగా ఎంఎల్సి ఎన్నికలు - ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే



గూడూరు, మార్చి 13 ప్రభాతవార్త

తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎన్నికలు గూడూరులో సోమవారం ప్రశాంతంగా జరిగాయి. గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా సాధారణ ఓటరులాగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. క్యూలైన్‌లో మహిళలు ఎక్కువగా ఉండటంతో వారి వెనుక ఉండి ఎమ్మెల్యే ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలని పోలీసులకు ఎమ్మెల్యే సూచించారు. ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే వరప్రసాదరావు మాట్లాడుతూ వైసీపీకి ఎంతో నమ్మకంగా ఉండే పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డిని పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని ఉపాధ్యాయల ఎంఎల్‌సిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారని తెలిపారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, బత్తిన విజయ్‌కుమార్, ముస్లిం మైనార్టీనాయకులు అజీజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసయ్య, నాయకులు మనోబులు సతీష్‌రెడ్డి, గోవర్ధన్, మహేంద్ర, రమణయ్య, హనీష్, అన్నం మురళి, శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న కమిషనర్ అనుపమ అంజలి



తిరుపతి కార్పొరేషన్, మార్చి 13, ప్రభాతవార్త

తిరుపతిలో సోమవారం నిర్వహించిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల పోలింగ్ కేంద్రాలను నగర పాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి, అదనపు కమిషనర్ సునీత పరిశీలించారు.

## సదుంలో 84.06 పోలింగ్ నమోదు

### ఓటును వినియోగించుకున్నా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



సదుం మార్చి 13 ప్రభాతవార్త

మండలంలో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగానే రాష్ట్ర విద్యుత్ పర్యావరణ అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వచ్చి తన ఓటును వినియోగించుకున్నారు. అనంతరం ఓటర్లు తమ ఓట్లను వేశారు. ఉదయం నుంచి కొంత మందకొడిగా పోలింగ్ సాగినా అనంతరం పుంజుకుంది. మండల పరిదిలోని 84.06 శాతం పోలింగ్‌నమోదైనట్లు తహశీల్దారు చంద్ర శేఖర్ తెలిపారు. మొత్తం 1293 పట్ట భద్రుల ఓట్లు ఉండగా 1087 మంది తమ ఓటు హక్కునువినియోగించుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఓట్లు 57 ఉండగా 55 మంది తమ ఓటును వినియోగించుకున్నారు. ఎంపిడీఓ వరప్రసాద్, ఎస్సై మారుతి పర్యవేక్షించారు. మధ్యలో డీఎస్పీ కృష్ణమోహన్ పోలింగ్ సరళిని పరిశీలించి వెళ్లారు ఆయన వెంట పుంగనూరు సీఐ మదుసూధనరెడ్డి పాల్గొన్నారు. ఆరోగ్య అధికారి ఉదయబాస్కర్ అధ్వర్యంలో పోలింగ్ కేంద్రంలో వైద్య సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

## రొంపిచెర్లలో 77.4 శాతం నమోదు

రొంపిచెర్ల, మార్చి13ప్రబాతవార్త



ఓటు వేసిన కొత్త పెళ్లికొడుకు లవకుమార్

నెల్లురు ప్రకాశం చిత్తూరు పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో రొంపిచెర్లలో సోమవారం జరిగిన పోలింగ్‌లో 77.4 శాతం ఓట్లు నమోదు అయినట్లు ఎన్నికల అదికారి ప్రసాద్‌నాయుడు తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో వంద శాతం ఓట్లు పోలైనట్లు చెప్పారు. మండంలో మొత్తం 1028 పట్టభద్రుల ఓట్లు ఉండగా 796 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు 35 ఉండగా 35 ఓట్లు పోలైనాయి. కల్లూరు సర్కిల్ సీఐ ఆశీర్వాదం, రొంపిచెర్ల ఎస్సై శ్రీనివాస్ బందోబస్తు నిర్వహించారు. విశేషమేమంటే చెంచుమరెడ్డిగారిపల్లెకు చెందిన లవకుమార్‌కు సోమవారం ఉదయం 8 గంటలకు స్థానిక తితిదే కల్యాన మండపంలో వివాహం జరిగింది. వివాహం అయిన వెంటనే వరుడు నేరుగా పోలింగ్ కేంద్రానికి వచ్చి తన ఓటును వినియోగించుకున్నాడు. పెళ్లిబట్టలలో ఓటువేయడానికి వచ్చిన అతన్ని చూసి అందరు ఆశ్చర్యపోయారు.

# ఆందోళనలు, ఉద్రిక్తతల మధ్య ఎంఎల్‌సి పోలింగ్







జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఘర్షణ, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పోలింగ్ సరళిని పరిశీలించి వస్తున్న ఎంఎల్ఏ మధుసూదనరెడ్డి, ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం

శ్రీకాళహస్తి, మార్చి 13 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలో ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ ఆందోళనలు, ఉద్రిక్తల మధ్య జరిగింది. సోమవారం సాయంత్రం వరకు ఆందోళనల మధ్య జరిగిన పోలింగ్ చివరి దశలో శ్రీకాళహస్తిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద ఉద్రిక్తతకు తెర దీసింది. ఇక్కడ దొంగ ఓట్లు పోలౌతున్నాయని దేశం నాయకులు ఆరోపించగా దానిని అధికార పార్టీ నాయకులు ఖండించారు. దాంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. దాంతో పోలీసులకు ముచ్చెమటలు పట్టాయి. ఇరువర్గాలు పౌరుషాలతో ఒకరి మీద ఒకరు పరస్పర దాడులకు ఉద్యుక్తులయ్యారు. ఈ సమయంలో పోలీసులు సమయ స్ఫూర్తితో వ్యవహరించారు. ఓ వైపు డివైయస్‌పి విశ్వనాథం, సిఐ అంజూయాదవ్, ఎస్ఐ తిమ్మప్ప, వారి సిబ్బంది అడ్డుకున్నారు. ఇరు వర్గాలను చెదరగొట్టడానికి లాఠీలకు పని చెప్పారు. దాంతో ఇరు వర్గాలను అక్కడ నుంచి పంపివేసారు. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు తిరుపతిపార్లమెంట్ తెలుగుయువత నాయకుడు డాక్టర్ కృష్ణయాదవ్ కారు అద్దాలను ధ్వంసం చేసారు.

**భారీగా పోలింగ్:**

శ్రీకాళహస్తిలోని 25 పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు కనీస సదుపాయాలు కల్పించలేదు. అయినా ఓటర్లు తమ ఓటు హక్కులను సద్వినియోగం చేసుకున్నారు. మండుటెండలను లెక్క చేయక నిజమైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే తీరులో దొంగ ఓట్లు కూడా పోలయ్యాయి. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లో మొత్తం పట్టభద్రుల ఓట్లు 15,043 ఉండగా ఉపాధ్యాయ ఓట్లు 811 ఉన్నాయి. ఇందులో శ్రీకాళహస్తి టౌన్, మండలంలో 75.6శాతం తొట్టంబేడు మండలంలో 80శాతం, ఏర్పేడు మండలంలో 76శాతం, రేణిగుంట మండలంలో 74 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. తొట్టంబేడు మండలంలో 972 మంది పట్టభద్రులు కాగా 790మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయులు 30మంది ఓటర్లు ఉండగా 29 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో వైకాపాదే విజయం..డాక్టర్‌సిపాయి

తిరుపతినగరం, మార్చి 13 ప్రభాతవార్త



తిరుపతిలోని టిపిపిఎం పాఠశాలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థానిక సంస్థల ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం తమ ఓటుహక్కును వినయోగించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రులు ఎంఎల్‌సి ఎన్నికలలో వైసిపి అభ్యర్థులు విజయడంకా మ్రోగిస్తారని అన్నారు. ఏర్పేడు పోలింగ్ కేంద్రంలో బిసి నాయకుడు మాజీ పాతవీరాపురం సర్పంచ్ దామోదరం, నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి తన అనుచరులతో దాడిచేశారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు 64శాతం ఎంఎల్‌సి సీట్లను ఇవ్వడం సింహభాగం మంత్రి పదవులు ఇవ్వడం లక్షలాది బిసిలకు ఫించను ఇవ్వడమే కాకుండా ప్రతి బిసి వృత్తిదారులకు ఫించను ఇచ్చి అక్కున చేర్చుకున్నారన్నారు. దాంతో బిసిలంతా వైఎస్ఆర్‌పార్టీ వైపు మారుతున్నారన్నారు. టిడిపి నాయకులకు అసహనం పెరిగి అక్రోషంతో, దౌర్జన్యాలతో నిరూపిస్తున్నారన్నారు. ఉదయం నుంచి జరిగిన ఓటింగ్ సరళి తర్వాత తెలుగుదేశం పార్టీ చిత్తుగా ఓడిపోతుందని అంచనాకు వచ్చారు. బిసిలు పెద్దఎత్తున పోలింగ్‌బూత్‌లకు వచ్చి వైఎస్ఆర్‌సిపి ఓట్లు కుమ్మరిస్తున్నారని గ్రహించి తెదేపా నాయకులు ఆవేశానికి ఆక్రోషానికి లోనవడం తగదన్నారు.

## వాహనం సహా 6 ఎర్రదుంగలు స్వాధీనం

సోమల, మార్చి13ప్రభాతవార్త



మండల పరిదిలో వాహనం సహా 6 ఎర్రచందనం దుంగలు పట్టుకున్నట్లు పీలేరు ఫ్లయింగ్ స్క్వాడ్ అటవీ అధికారి వెంకటరమణ తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వారికి రాబడిన సమాచారాన్ని బట్టి పీలేరు ఫ్లయింగ స్క్వాడ్ డీఎఫ్ఓ కిరణ్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం సోమల మండలం కందూరు గ్రామంలో కలికిరి కందూరు రోడ్డు కందూరు వంక వద్ద తనిఖీలు చేపట్టారు. ఉదయం 6.30 గంటల సమయంలో కలికిరి వైపు నుంచి ఒక వాహనం వేగంగా వచ్చింది. అటవీఅదికారులు దాన్ని అడ్డగించగా వెంటనే కారును ఆపి అందులోని వారు పారిపోయారు. ఈక్రమంలో ఒక వ్యక్తిని పట్టుబడ్డాడు. అనంతరం కారును తనిఖీ చేయగా అందులో 6 ఎర్రచందనం దుంగలు దొరికాయి. వాటితో పాటు కారును స్వాదీనం చేసుకున్నారు. వాటి మొత్తం విలువ రూ.10లక్షలు ఉంటుందని ఆయన చెప్పారు. దొరికిన వ్యక్తి వేలూరు జిల్లాకు చెందిన దొరైస్వామిగా తెలిపారు. అతను తెలిపిన మేరకు పారిపోయిన మిగిలిన రమేష్, సురేష్, గణేష్, కృష్ణ, రామ, కారుడ్రైవర్‌లను త్వరలో పట్టుకుంటామని చెప్పారు. దాడులలో అటవీ అధికారితో పాటు ఎఫ్‌బీవోలు ప్రతాప్, కుప్పుస్వామి, డ్రైవర్ చరణ్, ప్రొటక్షన్ వాచర్ ప్రభుతేజలు పాల్గొన్నారు.

13సోమల2ః దుంగలతోపట్టు బడ్డ నిందితుడు

## సింగపూర్‌కి తరలిన మృతదేహాలు



సింగపూర్‌కు తరలిస్తున్న మృతుల బంధువులు

నగరి, మార్చి 13 ప్రభాతవార్త: నగరి మున్సిపల్ పరిధి ధర్మా పురం వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సింగపూర్‌కు చెందిన దంపతులు యువరాజన్, నాగజ్యోతి మృత దేహాలను సింగపూర్‌కు తరలించారు. సోమ వారం సింగపూర్ నుంచి వచ్చిన నాగజ్యోతి తండ్రి వరదరాజు, చిన్నాన్న షణ్ముగనాథన్ పోలీస్‌స్టేషన్‌లోను, ఆస్పత్రిలో రికార్డుల పరంగా చేయవలసిన వ్యవహారాలను ముగించి మృతదేహాలను తీసుకెళ్లారు. మార్చురీలోని మృతదేహాలను చూసి వారు విలపించడం అక్కడ ఉన్న వారిచే కన్నీరు పెట్టించింది. ఈ సందర్భంగా షణ్ముగనాథన్ మాట్లాడుతూ యువరాజన్ సింగపూర్‌లోని హుయ్‌టంగ్ కాంట్రాక్టర్ ప్రైవేటు లిమిటెడ్‌లో మేనేజర్‌గా పని చేస్తున్నాడని, నాగజ్యోతి అక్కడే టీచర్‌గా పని చేస్తోందన్నారు. ఒక కుమారునితో ఏ చింతా లేకుండా ఆనందంగా గడుపుతున్న కుటుంబంలో విధి ఒక్క సారిగా తీరని విషాధాన్ని మిగిల్చిందన్నారు. దైవ దర్శనానికి వచ్చిన వారిని దేవుడు ఏకంగా తన వద్దకే తీసుకెళ్లాడని, చిన్న తనంలోనే తల్లిదండ్రులను పోగొట్టుకున్న వారి కుమారుని చూస్తే కడుపు తరుక్కుపోతుందంటూ విలపించారు. మృతదేహాన్ని తీసుకెళ్లి బంధువుల సమక్షంలో సింగపూర్‌లోని మండాయ్ క్రిమెటోరియం శ్మశాన వాటికలో దహనం చేస్తామన్నారు.



కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ తీరును పర్యవేక్షిస్తున్న కలెక్టర్ హరినారాయణన్.

## నేటి నుండి ముత్యాలమ్మ జాతర



చిల్లకూరు మార్చి13 ప్రభాతవార్త

తూర్పు కనుపూరు గ్రామంలో వెలసియున్న ముత్యాలమ్మ, పోలేరమ్మ అమ్మవార్ల జాతర నేటి నుండి ప్రారంభం అయి నాలుగు రోజులపాటు నిర్వహించబడుతుంది. దీనిలో భాగంగానే ఆదివారం రాత్రి కనుపూరు గ్రామంలోని పూజారి రమణయ్య ఇంటి సమీపాన తాత్కాలికంగా తాటిఆకులతో గుడిసెను ఏర్పాటు చేసి కొత్త కుండకు పసుపు కుంకుమ ,వేపచీరలు కట్టి కుండలో సొంటి అన్నం, చద్దిఅన్నం పోసి అయిదు కుటుంబాలవారు వండిన అన్నంను కుండలో పోసి పూజిలు నిర్వహిస్తారు. ఎప్పటి నుండో వస్తున్న ఆనవాయితీ ప్రకారం పటిమికిష్టయ్య, ఘటం కుండకు పూజలు నిర్వహించిన అనంతరం సోమవారం వేకోజామున ఘటం కుండ తప్పెట్లు, తాళాలతో ఈదురవారిపాళెం ,పోసిన వారిపాళెం, రావులవారిపాళెం, కొమరావారిపాళెం, అనంతరం కనుపూరు గ్రామంలో కూడా ప్రతి ఇంటి వద్దకు ఘటం కుండను దించి పూజలు నిర్వహిస్తారు. దీని అర్ధం కుటుంబసభ్యులందరు అమ్మవారి జాతరకు రావాలని ఆహ్వానం పలకడం జరిగింది. తప్పెట్లు, పంబజోళ్లు, కొమ్ము వారు వాయిద్యాల మధ్య ఘనంగా ఘటోత్సవం జరిగింది. మంగళవారం రాత్రి కనుపూరుకు చేరుకుంటుంది. అక్కడ నుండి జాతర ప్రారంభం అవుతుందని ఆలయ ఇఒ కొమ్మలపూడి నవీన్‌కుమార్ తెలిపారు.

**కనుపూరు జాతరకు బస్సులు ఏర్పాటు**

తూర్పు కనుపూరు గ్రామంలో జరుగుతున్న ముత్యాలమ్మ అమ్మవారి జాతర నాలుగురోజులుపాటు నిర్వహిస్తారు. ఈ జాతరకు ఆర్టీసి అధికారులు, గూడూరు నుండి 40 బస్సులు, వాకాదు నుండి 50 బస్సులు, సూళ్లూరు పేట నుండి 20 బస్సులు, నెల్లూరు నుండి 20 బస్సులు, సూళ్లూరుపేట నుండి 20 బస్సులు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. గూడూరు నుండి కనుపూరుకు 45 రూపాయాలు చార్జి, నెల్లూరు నుండి కనుపూరుకి 100 రూపాయాలు, కోట నుండి 40 రూపాయాలు, వాకాడు నుండి 45 రూపాయాలు, నాయుడుపేట నుండి 90 రూపాయాలు, ముతుకూరు నుండి 45 రూపాయాలు, సూళ్లూరుపేట నుండి 95 రూపాయాలు చార్జీలతో జాతరకు ఆర్టీసి బస్సులు నడుపుతున్నామని గూడూరు డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు అన్నారు.

**నేడు జరుగు కార్యక్రమాలు**

పోలేరమ్మ అమ్మవారి నిలుపు ముత్యాలమ్మ అమ్మవారికి బంగారు చీర అలంకారం పుష్పాలంకారం నిర్వహిస్తారు. సాయింత్రం కంచికామకోటి పీఠం మరియు టిటిడి ఆస్థాన విద్యాంసులచే గొప్ప నాదస్వర కచ్చేరి అనంతరం అమ్మవారు అర్ధరథంపై సింహవాహన సేవ నిర్వహించబడును ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు 516లు చెల్లించి అమ్మవారి ప్రసాదం, పసుపు, కుంకుమ గాజులు పొందవలెను.

## నేటి నుండి ఆకాశమంత సంబరాన్నిచ్చే సుగుటూరు గంగమ్మ జాతర

పుంగనూరు, మార్చి13 ప్రభాతవార్త

విజయనగర ప్రభువులు పరిపాలనా కాలంనుంచి సంస్థానాధీశులకాలం వరకు తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న పుంగనూరు ప్రాంత ప్రజలకు ప్రధమదైవంగా పూజలందుకుంటున్న సుగుటూరు శ్రీగంగమ్మజాతర నేటి నుంచి వైభవంగా ప్రారంభంకానుంది. మంగళవారం అర్థరాత్రి అమ్మవారిని ప్రతిష్టించనున్నారు. సకల శుభప్రదాయినిగా ఆరోగ్య ప్రదాయిగా, భక్తుల పాలిట కల్పవల్లిగా పట్టణం నడిబొడ్డులో వెలిసిన గంగమ్మకు ఏటా జరిగే జాతరకు శతాబ్దంపైగా చరిత్ర వుంది. జిల్లాలో జరిగే ఇతర గంగమ్మజాతరలకు, పుంగనూరు జాతరకు హస్తిమసికాంతర తేడా ఉంది. చుట్టు పక్కల వందలాది గ్రామాల నుంచి మేళతాళాలలో లక్షలాదిగా తరలివచ్చే భక్తజన సందోహం, లయబద్ధమైన గ్రామీణ నృత్యాలు చూపరులను ఉర్రూతలూగిస్తాయి. పట్టణమంతా వీధివీధీ, ఇళ్ళిళ్ళూ కొత్తఅందాలును సింగారించుకుంటాయి. జాతి, కుల, మత బేధాలు లేక సకల ప్రజలు కలిసి పూజించే గంగమ్మజాతర నాడు అందరికీ పండుగే. ప్రతిఏటా జరిగే జాతర ఊరికి పెద్దపండుగ. జమీందార్ల ప్యాలెస్‌లో ఉంచిన గంగమ్మను జాతర సందర్భంగా చీకటిగదిలోనుంచి వెలపలకు తీసుకువస్తారు. అనంతరం జమీందారి వంశస్తులు గంగమ్మ నగలు, ఆభరణాలను పోలీసు అధికారులకు అప్పగిస్తారు. ఈతర్వాత గంగమ్మకు తొలిపూజను జమీందార్లు ప్యాలెస్‌లోనే నిర్వహిస్తారు. ఆ తరువాత పక్కనే వున్న గుడివద్ద బెస్త, రెడ్డి, కరణం, జమీందారి పూజలు పూర్తయిన తరువాత ఆమెను ఊరేగింపుగా పట్టణంలోకి తీసుకువస్తారు. ఈ సందర్భంగా అడుగడుగునా అమ్మవారికి జంతుబలులు యధేచ్ఛగా సమర్పిస్తారు. ఊరేగింపు సందర్భంగా తమిళుల భీకరపోరాట నృత్యాలు చూడదగినవి. ఇదే సందర్భంగా పట్టణంలో అష్ట గంగమ్మలకు కూడా విశేషపూజలు నిర్వహిస్తారు. నడివీధి, గంగమ్మ, మొగసాలగంగమ్మ, పొలిమేరగంగమ్మ, మలారమ్మ, ఎల్లమ్మ, ఏటిగడ్డపాళ్యంలో ఇద్దరు అక్కచెల్లెళ్ళైన గంగమ్మలు, ఉత్తరపొలిమేర మారెమ్మ, ఆచార్లు సమర్పించే శిరస్సు గంగమ్మలు పూజలందుకుంటారు. సుగుటూరు గంగమ్మజారత కోసం పుంగనూరు పల్లెలు, పట్టణ ప్రజలంతా సిద్ధమయ్యాయి. ఇప్పటికే పుంగనూరు పట్టణ ప్రాంతమంతా తమ ఇండ్లకు రంగులు వేసుకుంటుండగా, పల్లెలో ప్రజలు వెల్లవేసుకుని, ఇంటి సామాన్లు శుభ్రంచేసుకునే యత్నంలో పడ్డారు. కాగా జాతర కోసం పుంగనూరులోని ప్రధాన ప్రాంతాలలో చేపట్టాల్సిన పనులను మున్సిపల్ యంత్రాంగం సమీక్షించింది. మాజీ ఎమ్మెల్యే, మాజీ జమీందారిణి దివంగత రాణిసుందరమ్మణ్ణి తనయులు, కుటుంబసభ్యులు కార్యక్రమాల నిర్వహణకు సిద్దంగా ఉన్నారు. జాతర కోసం వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని వ్యాపారస్తులు వ్యాపార సామాగ్రి సిద్ధం చేసుకోగా, ఆదివారం నుంచినే వ్యాపారాలు ఊపందుకున్నాయి. పట్టణంలో పలువురు గంగజాతరకు చేయాల్సిన శ్రమదాన, సేవా కార్యక్రమాల నిర్వహణలకు కార్యక్రమాలు సిద్దంచేస్తున్నారు. వివిధ సంఘాల ఆధ్వర్యంలో మంగళ, బుధవారాలలో జరిగే న్నదాన కార్యక్రమాలు ఏర్పాటు ఇప్పటికే ఒక కొలిక్కి వచ్చింది. జాతరకు అమ్మవారిని దర్శించుకునే భక్తులు వచ్చి పోయే మార్గాలను పోలీసులు పర్యవేక్షించి చర్యలుచర్యలకు రంగం సిద్దం చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాన్ని కలుగచేయకుండా చర్యలు చేపట్టేందుకు బందోబస్తు పెద్దఎత్తున రప్పించనున్నారు. సి.ఐ మధుసూదన్‌రెడ్డి,, ఎస్.ఐ మోహన్‌కుమార్‌లు నగరివీధిలోని జాతర నిర్వహించే ప్రాంతం వద్ద చేపట్టాల్సిన జాగ్రత్తలపై స్థానికులతో చర్చించారు. కాగా పిల్లలకోసం వేలాదిగా తరలివచ్చే బొమ్మలస్టాల్స్ ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే విషయాలను కూడా ఇప్పటికే నిర్ణయించారు.

# శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు

### 25వేల మంది దర్శనం.. అభిషేకాలకు పెరుగుతున్న ఆదరణ



శ్రీకాళహస్తి, మార్చి 13 ప్రభాతవార్త

దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. సోమవారం ఆలయం భక్తులతో కిట కిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సోమవారం 25వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇక వరుస సెలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఒ వికెసాగర్‌బాబులు వివరించారు. సోమవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు. ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 2221 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 165 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 64 జరిగాయి. అర్చనలు 174, గోపూజలకు 77 మంది దీపారాధన 18 హోమాలు 4 జరిగినట్లు అధికారులు వివరించారు.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:**

సోమవారం ఉదయం నుంచి చలి, ఎండలను సైతం లెక్క చేయక రాహుకాల సమయంలో పూజలు చేయించుకొవటానికి వచ్చిన భక్తులు ఎండలను లెక్క చేయలేదు. పూజలకు హాజరయ్యారు. ఆది, సోమవారాల్లో రోజూ 40వేల మంది భక్తులు తగ్గటం లేదు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని ఇఒ సాగర్‌బాబు వివరించారు. మిగిలిన రోజుల్లో కనీసం 20వేలు తగ్గటం లేదు. దాంతో ఆలయ ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.

**తండోపతండాలుగా భక్తులు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది. దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. కొత్తగా లోబావిలో కైలాస సదన్‌లో 125 గదులున్నా తగిన సమాచారం లేదు. వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.